# చిలిపి చేష్టలతో మధురానుభూతిని ఇచ్చిన ఆ అపరిచితుడు మళ్ళీ ఎలా ప్రత్యక్షమయ్యాడు?

# అతడే... నా

సయ్యద్ జహీర్ అహ్మద్ కథ

ప్రకృతి అందాల్ని యావత్తు తన స్వంతం చేసుకున్నట్టు రంగురంగుల విద్యుద్దీపాలంకరణ. ఇంద్రధనుస్సు ఆర్చీలతో — నియెన్, మెర్క్యూరీ, ఫ్లోరోసెంట్ లైట్ల ప్రకాశవంతమైన కాంతులతో — చక్రభ్రమణంలా గుండ్రంగా తిరుగుతున్న జాయింట్ వీల్. శ్రావ్యమైన రాగామృత రంజిత రసానుస్వాదనలు సెలయేటి గలగలా గండు కోయిళ్ళ గానంతో మ్యూజికల్ నైట్. పురివిప్పి నాట్యమాడే మయూర వయార అభినయంలలో ముగ్ధ శృంగార నాట్య వేదికలలో ప్రతి అయిదారు నిముషాలకోమారు వాణిజ్య ప్రకటనలతో ఇంద్ర ప్రస్థంలా వుంది ఎగ్జిబిషన్ ప్రాంగణం.

కడచిన రోజు ఎగ్జిబిషన్ ప్రోగ్రామ్ వేసుకున్న సేహితురాండ్రు నీరజ, జలజ, వనజ రాకకోసం ఎదురు చూసిచూసి రావందుకు అసహనంగా మెటికలు విరుస్తూ విరాశ నిట్టూర్చి — విసుగ్గా 'సెల్ఫిష్ జాయింట్స్' మనసులోంచి వెలికి వచ్చిన తిట్టును అదుపు చేసుకోలేకపోయింది తనూజ. ఆమె అలా అందంగా తిట్టుకోవడం ఓ ఇరవైసార్లయినా వుంటుంది.

వారం రోజులనుంచి ఎగ్జిబిషన్ చూద్దామని సర్దాగా చెప్పుకొని సమయం వెళ్ళబుచ్చడమే. నిన్నటి రోజు ప్రోగ్రామ్ ఫిక్స్ చేసుకొని ఈ రోజు ముగ్గురు స్నేహితురాండ్రు 'హ్యాండ్' యిస్తే ఎంత బాధగా వుండదు. ఇంటికి వెళ్ళిపోదామంటే రాకపోకల ఆటోచార్జీలు బూడిదలో పోసిన పన్నీరవుతుంది. అందుకు తనూజ తిరిగి వెళ్ళడానికి మనస్కరించక బుకింగ్



కౌంటరులో టికెటు తీసుకొని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రవేశించింది.

ఎగ్జిబిషన్‌లో ఎంటర్ అవుతూనే ఎడమ వైపు ఆప్కో హాండ్లూం శారీస్ స్టాలు కంటపడింది. ఆ స్టాలుకు చక్కెరకు చీమల్లా ఆడవాళ్ళు నిండుకున్నారు. తమాజ నామమాత్రంగా చూసింది. రెండవస్టాలును చేరింది. ఆ స్టాల్లో అన్ని రెడిమేడ్

దుస్తులు వున్నాయి.

ఒక్కసారి ఆమె మధ్యతరగతి మనస్తత్వం ఘోషించింది. 'డబ్బుంటే ఈ ప్రపంచాన్నే కొనవచ్చునని', తన దగ్గర డబ్బు అంతంత మాత్రమే వున్నందుకు ఆమెకా అభిప్రాయం కలిగింది. ఊరకే చూసి మనసును తేలిక పరచుకోవడమే కాక తనకా స్తోమత లేదు.

నలుగురైదుగురు గుంపుతో కలిసి ముందరి స్టాలు వైపుకు నడచింది. అక్కడ గోల్డ్ కవరింగ్ నగలు పెద్ద ఎత్తున అమ్మకం జరుగుతుంటే కదలకుండా అక్కడే నిల్చొని నగల్ని చూస్తూ అరగంట నుంచి యించుకైనా జరగలేదు. అయినా అంతరంగా ఏదో ఒక చిన్న నగ కొనాలనే బలీయమైన కోర్కెను చంపుకోలేక ముక్కుపుడక దగ్గరి నుంచి గాజులదాక చౌక బేరమాడింది. కొనడం మాత్రం ఎండమావి అయింది.

అరగంట నుంచి పిరుదునకేదో గుచ్చుకొంటుండంటంతో వెనక్కు తిరిగి చూసింది. తనకంటె ఒక అడుగు ఎత్తుగల అబ్బాయి తనకేసి చిరునవ్వులు చిందిస్తూ — పైటచాటు నుంచి పొడుచుకువచ్చిన యవ్వన గిరులను చూపుల మీటరుతో కొలత వేస్తున్నాడు.

అప్పుడు కలిగింది తనూజ హృదయ కాసారంతో గులకరాయి విసరేసిన సంచలనం . ఎడంగా జరుగుతూ మచిలీపట్నం గాజుల్ని తీసుకొని పరికించి చూస్తుంది. అతను మరింత చేరువయ్యాడు. ఎంత చేరువంటే — అతను నిశ్వాస విడిచినపుడు తనూజ కురులు అలల్లా తేలిపోతున్నంత మితిమీరిపోతున్న అతని చొరవను చూస్తుంటే ఆమెకు చిరాకు పుట్టుకొచ్చింది.

"ఎంతసేపమ్మా! అరగంట నుంచి చూస్తున్నారు. ఒక్క నగ కూడా కొనలేదు' ' అన్న సేల్స్‌మెన్ మాటకు తాను కొందామని ఇష్టపడిన గాజుల ఖరీదు ఎక్కువగా వున్నందుకు నిరాశగా మూలిగింది.

స్టాలు సేల్స్‌మెన్ తన వెనుకనున్న అబ్బాయితో 'భర్త సెలెక్షన్ని ఏ భార్య అయినా తీసి పడేస్తుందా? మీరైనా సెలెక్ట్ చేయండి సార్ ఆమె సెలెక్ట్ చేసేట్టు కన్పించలేదు'' అన్నాడు.

తనూజ స్టాలు వాణ్ణి కొరకొరచూసింది. 'వీడికిదేం పోయే పెళ్ళి కాని తనతో అతన్ని భర్తగా సంబంధాన్ని అంట గడతాడు రాస్కెల్' తిడుతూ మనసులో ఉడికిపోయింది.

సేల్స్‌మెన్ సేల్స్ చేయించగలిగే మాటలే మాట్లాడాలి గాని తన పరిమితిని దాటిపోతున్న మాటలని అర్థం చేసుకొని 'సారి మేడమ్. సారి సార్' మీరు భార్యాభర్తలనుకొన్నాను. క్షమాపణ చెప్పడంలో కూడా ఒక విధమైన సంబంధాన్ని జొప్పి చెప్పాడు.

అతను ఇట్స్ ఆల్‌రైట్ అన్నాడు. కాని తనూజ అనలేదు. ఆమెకు పీకల్దాక కోపం వుంది. అతన్లో ఎలాంటి కోపం లేదు. కాని సువర్ణావకాశంగా భావించి చూపుడు వ్రేలుతో కుచాగ్రాన్ని తాకేలా వేయిదూసి 'ఆ హారం ఇటు ఇవ్వండి' తన ధోరణిలో సేల్స్‌మెన్‌తో తెలివిగా.

మెత్తగా నెమలి పిక్కలంతా మృదువైన భాగాన్ని స్పృశించిన అతను ఏవో యక్ష

లోకాల్లో విహరించిన అనుభూతి చెందాడు.

తనూజకు విద్యుత్ప్రవాహకమైనట్టు వళ్ళు ఝల్లుమంది. గుండె ఘల్లుమంది. ఈడుజోడు వయసు కాబట్టే అలా అనిపించినా తనూజ మాత్రం కృత్రిమ కోపాన్ని ముఖమ్మీద పులుముకొని అక్కడ నుంచి కదలి దూరంలో వున్న పచ్చిక మైదానంలో కూర్చుంది.

మనసు ఓ పట్టాన కుదుట పడలేదు. తనలో కలిగే మానసిక మార్పుతో శారీరకంగా స్పందించసాగింది. తన మనసును అల్లరి పట్టిస్తున్న హీరో ఏడి? కనపడ్డం లేదే? తుమ్మెదలా వచ్చి మిడతలా ఎగిరిపోయాడా? ఏమైనట్టు? దృష్టిని మొత్తం ఎగ్జిబిషన్ గ్రౌండునంతా సారించింది. కనుచూపు మేరలో జనాల్లోగాని ఎక్కడ అతని జాడ కనిపించలేదు.

ఒకసారి కలత చెందింది. మనసు చేస్తున్న గారాన్ని జోకొట్టడానికి తన విశ్వప్రయత్నం వృథా అయింది. తను ఎగ్జిబిషన్‌కు రాకపోయినా బావుండేది. వచ్చినందుకు అతను తుంటరి చేష్టలతో ఉడికించి అదృశ్యమైపోవడం బాధాకరం. అంతటి వ్యధను తానెప్పుడు భరించగలిగింది!' అంతరాత్మ తీయగా మూలిగింది.

జనాలను త్రోసుకొంటూ — వెదుక్కొంటూ అతను వస్తున్నాడు. ఆమె దగ్గరికొచ్చేదాక గమనించలేదు.


"ఎవరికోసం ఆ నిరీక్షణ" అన్నాడు చిర్నవ్వుతో.

"ఎవరికోసమైతే మీకెందుకూ?" అనడం సంస్కారం కాదనుకొని —

"నేను నిరీక్షించే వాళ్ళకోసం" అంది తెలివిగా అతని మాటను తిరగపలుకుతూ —

"ఇక మీ ఫ్రెండ్సు రావట్టేకదా!" ఆట పట్టిస్తూ.

ఇతనికెలా తెలుసు తన ఫ్రెండ్స్ కోసం ఎదురుచూసింది. మొత్తానికి చాలా



చురుకైనా పిలగాడనుకుంది.

అతనిముందు డామినేషన్ వుండాలని మూతి ముడ్చుకొని సమాధాన మివ్వదలచు కోలేదు.

'ఇదిగో ఈ ఐస్క్రీమ్ తీసుకొండి అందాక రావచ్చునేమో! మీలో వున్న కోపం తగ్గిపోవచ్చునేమో!' ఒక మాట చెప్పనా — 'మీరు కోపంలో మరింత అందంగా వుంటారు' అన్నాడు నిర్మొహమాటంగా.

అందుకామె అతన్ని ఓరగా చూసి విసుగ్గా లేవబోయింది. అతను ఆమె గుండ్రటి భుజాన్ని నొక్కిపట్టి లేవనీయలేదు. లేచిన కూర్చొనబోయి బాలెన్స్ తప్పి అతని వళ్ళో వాలింది.

తనూజ తనువు ఒక్కసారి పులకరింతలకు లోనయింది.

నీరజ, జలజ, వనజలు అలా తాకినప్పుడగాని, ఆలింగనం చేసుకున్నప్పుడుగాని, భుజాలమీద చేతులు వేసుకున్నప్పుడగాని, ఒకరి పట్టుచీరల కుచ్చిళ్ళను సవరించుకొన్నప్పుడుగాని — టైలరు సరిగా కుట్టని జాకెట్టు స్తనాలపై సరిగా అమరిందా లేదా అని జాకెట్టు అంచుల్ని లాగి కుదించుకోవడంలో తనకా ఫీలింగ్ రాలేదు.

వనజ చెప్పింది మాత్రం జ్ఞాపకమొచ్చింది. ఆడదాన్ని ఇంకో ఆడది స్పర్శించుకుంటే ఎలాంటి ఫీలింగ్ వుండదు. ఎటొచ్చి మగాడి స్పర్శకే ఆడది తనయత్వం చెందుతుందని చెప్పింది. పురుషుని స్పర్శకు స్త్రీ ఎంతగా స్పందిస్తుందో ఇప్పుడ నుభవపూర్వకంగా తెలుస్తుంది. వనజకు ఆ అనుభవం వుంది కాబట్టే అంది. కాపోతే నలుగురు కామెంట్స్ చేసే మగ క్లాస్‌మేట్స్ వున్న చోట పని కల్పించుకొని వాళ్ళతో రాసుకొంటు పూసుకొంటూ తిరగటం ఎన్నిసార్లు చూడలేదు.

'ఐస్క్రీమ్ తీసుకొండి ప్లీజ్' అన్నాడు తన ఆలోచనల్ని భగ్నం చేస్తూ.

వళ్ళో వాలిన తనూజ గండు చీమ కుట్టినట్టు ఉలిక్కిపడి లేచింది. అతని అభ్యర్థనను నిరాకరించదల్చుకోలేదు. ఆమె తీసుకోకపోతే అతను బలవంతంగా యిచ్చుకునే స్థితిలో లేడతను.

తనూజ అయిస్క్రీమ్ తీసుకొని చిన్నపిల్లలా తింటు వుంటే అతను ఆమె పెదవుల వంక చూస్తున్నాడు.

తనూజ బి.ఎ. చదువుతున్నా — ఎదుగుదల తెచ్చిన మార్పుతో పెద్ద మనిషిలా కన్పిస్తుందే తప్ప చిన్న పిల్లల చేష్టలకు ఏ మాత్రం తీసిపోనివి.

'మీపేరేంటో తెలుసుకోకుండానే మీ అందానికి మీ కళ్ళల్లో పుట్టిపడే అమాయకత్వానికి గురయ్యాను. మీరంటే నాకిష్టం' అన్నాడు.

శిలాప్రతిమ అయిందామె. అయిస్క్రీమ్ కరిగి జారిపోతుంది.

'ఆడదాన్ని వశం చేసుకోవడానికి మగాడి మెచ్చుకోలు చాలు. అలాగని మగాణ్ణి ఆడది హీరోగా కాలరు సవరిస్తే చాలు. చీరకుచ్చిళ్ళలో సాష్టాంగ పడతాడు' అని ఎప్పుడో — ఎక్కడో అనుభవంగల ముసలమ్మలు చెప్పినట్టు గుర్తు.

'పలకరేం' ప్రశ్నించాడు. తను కనురెప్పలు రెపరెపలాడించి మౌనంగా సిగ్గుతో

నిరుత్తరాలైంది.

మౌనమే అర్ధాంగికారమని అతనికి తెలిస్తే ఆమె అభిప్రాయాన్ని అడిగి వుండేవాడు కాదు.

'జాయింట్ వీల్'లో కూర్చుందామా! ఉబుసుపోక అడిగాడు.

జాయింట్ వీల్ అంటే తనకు చాలా యిష్టం. అందుకే 'సరే'నని తలూపింది. తన ఫ్రెండ్స్ వస్తానని 'హ్యాండ్' యిచ్చి రాకపోయినందుకు మంచి కంపెని దొరికిందనుకుంది.

అతడు టికెట్లు కొనడానికి వెళితే 'డబ్బు తీసుకొండి' అంది పర్సు కెలుకుతూ

'ఫర్వాలేదండి. తర్వాత ఖర్చు పెడుదురుగాని' అంటూ ఫాస్ట్‌గా వెళ్ళి టికెట్ కౌంటరులో రెండు టికెట్సు తీసుకొన్నాడు

ఇద్దరు వెళ్ళి ఒకే చోట కూర్చున్నారు.

అతనెప్పుడూ జాయింట్ వీల్‌లో కూర్చొని ఎరుగడు. అతని ఫ్రెండ్స్ జాయింట్ వీల్లో కూర్చోమని బలవంతపెడితే 'లక్ష రూపాయలిచ్చి అయిదు లక్షలు రూపాయలు ఇన్స్యూరెన్స్ చేయించినా జాయింట్ వీల్లో కూర్చోను' అనే వాడు భయంతో. ప్రస్తుతం ఒక అమ్మాయి తన ప్రక్కన బొమ్మలా వుంటే జాయింట్ వీల్‌లో థ్రిల్ ఎలా వుంటుందో చూద్దామని ఉత్సాహంతో — పౌరుషంతో అన్నాడు.

జాయింట్ వీల్ మెల్లగా తిరగనారంభించింది. పైకి వెళ్ళినపుడు విసిరికొట్టినట్టు — క్రిందికి దిగినపుడు జారి పడినట్టు — కడుపులో ప్రేవులు వుండలు చుట్టుకొన్నట్టు గుండె స్థానభ్రంశమై పైకి క్రింది స్కిప్పింగ్ చేసినట్టు ఫీలింగ్.

జాయింట్ వీల్ వేగంగా తిరుగుతుంది.

'అమ్మ బాబోయ్ !' అన్నాడు గట్టిగా.

తనూజ కిలకిల నవ్వుకుంది.

ఇద్దరు ఒకర్నొకరు గట్టిగా పట్టు

## అజాత శత్రువు



'నాకిప్పుడు తొంభై ఏళ్లు. ఈ ప్రపంచంలో నాకు ఒక్క శత్రువు లేదు తెలుసా' చెప్పాడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవించిన సుబ్బయ్య.

'ఎలా?' ఉత్సాహంగా అడిగాడు ప్రసాద్.

'అంతా చచ్చిపోయారు' చెప్పాడు సుబ్బయ్య.

— పద్మావతీదేవి (నిడుబ్రోలు)

కున్నారు. అలా పట్టుకొన్నప్పుడు అతని ఒక చేయి ఆమె నడుముచుట్టూ — తనూజ ఒకచేయి అతని మెడచుట్టూ బిగుసుకున్నాయి. రెండో చేత్తో కడ్డీలు పట్టుకున్నారు. కళ్ళు మూసుకున్న యిద్దరికి త్రిశంకుస్వర్గంలా వుందనిపించింది.

అయిదు నిముషాల తర్వాత వేగం తగ్గి నిలబడింది.

ముందుగా తనూజ దిగింది. అతను దిగి తూలిపడబోతూ వచ్చి పచ్చికలో కూర్చున్నాడు కళ్ళు మూసుకొని.

'కళ్ళు తిరిగి పోతున్నాయండి' అన్నాడు.

తనూజ వచ్చే నవ్వును ఆపుకోలేకపోయింది. కిలకిలా నవ్వేసింది. కాసేపటికి మామూలు స్థితికి వచ్చి అతనామె పాదివి పట్టుకొని నడిచాడు.

'ఇంటికెళదామా?' అంది తనూజ.

'మళ్ళెప్పుడు కలుస్తారో కాని మీ గురించి చెప్పలేదే?' అన్నాడతను.

'మీ గురించైతే చెప్పారా?' అంది తనూజ.

'నా పేరు శశితేజ్. ఢిల్లీలో ఏరోనాటిక్స్‌లో జాబ్ చేస్తున్నాను' అన్నాడు.

'నా పేరు తనూజ. గవర్నమెంటు కాలేజిలో బి.ఏ. చదువుతున్నాను. వీలైతే శనివారం మధ్యాహ్నం లీజర్ పీరియడ్స్ వున్నాయి. అప్పుడు కలవండి' అంది హుషారుగా.

అందాక ప్రేమ మైకంలో ఉగిపోయి చివరిగా విడిపోయేటప్పుడు ఒకర్ని గురించి రెండుమూడు పాడి మాటల్లో తెలుపుకుంటూ ఎగ్జిబిషన్ బైటికి మెల్లగా నడిచారు .

ఆటో పిలిచి ఇద్దరు ఆటోలో ఎక్కారు. ఆటోలో వున్నంతవరకు ఆమె దేహశిల్పంపై అతని చేతులతో తడుముతూ — జాకెట్టు ఉబ్బరాల్ని మునిపెదాలతో పైపైన స్పృశిస్తూ — బుగ్గలమీద మృదువుగా ముద్దిడుతూ పెదవి పెదవిని చుంబిస్తూ నాలుకను ఆమె నోటిలో నానిపి దంతక్షతాలను క్షోభిస్తూ — చంకల్లో తలదూర్చి చేతుల్ని నడుముచుట్టూ తిప్పుతూ బొడ్డులో నాలుకతో తాడిస్తూ వుంటే ఆమె కూడా అతనికి అనుగుణంగా రబ్బరు బొమ్మలా వంగిపోతూ హత్తుకొంటూ గుటకలేస్తూ తన్మయత్వంతో కాగిపోతూ వుంది. అతడు ఆమెను తన ఒడిలో కూర్చోబెట్టుకొట్టుకొని మెడవంపుల్ని పెదాలతో మర్దిస్తూ — పొట్టమీద నడుము మీద కదులుతున్న చేతుల్ని బొడ్డుకు జానెడు క్రిందికి జార్చి మోక్షగుండాన్ని శోధిస్తున్నాడు. ఆమె ఆవేశంతో వగరుస్తూ వుంది. తమకం నిండిన గొంతులో 'హా... మ్మా...' అంది.

అప్పుడే ఆటోవాడు ఆటో టర్న్ చేయడంతో అతని వళ్ళోంచి జారి సీట్లో కూర్చుంది. శశితేజ్ తనెక్కడ దిగాల్సిందో గుర్తుకు తెచ్చుకుని దూరంగా జరిగాడు. ఆటో వాడికి వెనుకజరిగే తతంగం తెలియదు. అతను డ్రైవింగ్‌లో లీనయమ్యాడు కాబట్టి.

చెదరిన పైటను సవరించుకొని పీయూషం అంటిన బుగ్గల్ని తుడుచుకొంది. శశితేజ్ ఆటోవాణ్ణి ఆగమని చెప్పి అసలు

చార్జికంటె పది రూపాయలు సర్ చార్జి కలిపి యిచ్చి వెళ్ళిపోయాడు.

ఆటో తనూజ యింటిముందు వాలింది. తనూజ యింటికెళ్ళి ముఖం కడుక్కొని ఆకలి తీర్చుకుంది. తనూజ తల్లి కళావతమ్మ అస్వస్థత వున్నందున తొందరగా పడకెక్కడంతో — తమ్ముడు రాజీవ్ అక్క లేనందకు యింటి పనులు చక్కదిద్దుకొని పుస్తకాలలో తలదూర్చాడు. తండ్రి వచ్చేటప్పటికి అర్ధరాత్రి కావచ్చు. ఆ వేళకంతా తాము నిద్రలో జారుకుంటారు. అర్ధరాత్రి తలుపు తట్టితే మేల్కొన్న వాళ్ళు తలుపు తీస్తారు. ఆ యింట్లో ఆ రాత్రి పరిస్థితి.

తనూజ పడకేయడం మాటేగాని కనుకు పట్టలేదు. నిండా శశితేజ్ అల్లరి పనులు ఎదలో సొదపెడుతుంటే తీయని మధురోహాలతో పక్క కుదరక పొర్లుతూ — స్పందిస్తూ — నిట్టూరుస్తూ — పదే పదే తలచుకొంటూ — తనలో ఆహ్వానించుకొంటూ — తలగడను రొమ్ములకేసి హత్తుకొంటూ ఊహాతీరాలలో తేలిపోతూ మబ్బు తునకల్ని ఏరుకుంటూ శశితేజ్ మీద ప్రేమను పెంచుకొంటూ తనకు తెలియకుండానే నిద్రలో జారుకుంది.

ఉదయం ఆలశ్యంగా లేచింది తనూజ. రోజు నాలుగింటికే లేచేది. లేచిన తనూజకు రాత్రి ఎగ్జిబిషన్‌లో — ఆటోలో జరిగిన సంఘటనలు కళ్ళముందు తెరలు తెరలుగా కన్పిస్తున్నాయి. నిద్ర చాలక కళ్ళు అరమోడ్పులవుతున్నాయి. పైటకొంగు చెదిరిపోయి మదనమూలలకు యిరుక్కొని అవస్థ పడుతుంది.

'తనూజ లెయ్యవే ఆరైన నిద్ర చాలటం లేదే ఏంత ప్రొద్దెక్కిందో' తల్లి పిలుపుతో బలవంతంగా కళ్ళు తెరిచినా తలగడ గారాలు పోతూంటే 'తప్పుతుందా!' అన్నట్టు లేచి నిల్చొని వళ్ళు విరుచుకొంది. వళ్ళు ఉబ్బి జాకెట్టు బిగుతై ఫట్‌మని రెండు హుక్స్ ఊడిపోయాయి. గబగబ పైట సర్దుకుంది.

## బాల్యంలేని బాలలు



*మనదేశంలో 'బాల్యం' 'ఎంజాయ్' చేయని పిల్లలు చాలామంది ఉన్నారు! మామూలుగా పిల్లలు రోజుకు అయిదుగంటలకంటే ఎక్కువ పని చేయ కూడదు —*

*అయితన తమ తల్లిదండ్రుల బలవంతంతో — కుటుంబ పోషణ కోసం ఎందరో చిన్నారి పిల్లలు పదిగంటలదాకా బండ చాకిరీ చేస్తున్నారు మనదేశంలో! ఇలా చదువులేకుండా బానిస బతుకుతో సతమతమవుతున్న పిల్లలలో యాభైశాతం మంది మనదేశంలో సరైన ఇల్లులేక రాత్రి పూట ఆరుబయటే పడుకొంటున్నారట! ఈ పిల్లలలో 25 శాతం మంది ఎన్నో వ్యాధులతో కూడా బాధపడ్తున్నారట! తమ పిల్లల్ని స్కూలుకి పంపని తల్లిదండ్రుల్ని కఠినంగా శిక్షించిన రోజునే... ఈ సమస్యకో పరిష్కారం లభిస్తుంది! మరి ఆ పని చేసేదెవరుసార్!!*

— జూపిటర్

'లేచావా! ఇంకా పడుకునే చచ్చావా! రాత్రి మీ బావ ఊరి నుంచి వచ్చాడు చూడు. వాణ్ణి లేపి స్నానానికి నీళ్ళు కాచివ్వు' అంది తల్లి.

తన అయిదేళ్ళనాడు బావను చూసింది. అప్పుడే అత్తయ్య కామెర్ల వ్యాధికి బలై వెళ్ళిపోయింది. అత్తయ్య పోవడంతో బావ గారాబంగా పెరిగాడు. బావ చిన్నప్పుడు దుడుకుగా ప్రవర్తిస్తుంటే మామయ్య చితక బాది రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించాడు దూరంగా ఉండే ఊర్లో. చేర్పించిన కొన్నాళ్ళకు మామయ్య కూడా పాడె కట్టేశాడు. మామయ్య వెళుతూ అమ్మని పిలిచి 'చెల్లెమ్మా నీ కూతుర్ని నా కొడుక్కిచ్చి పెళ్ళి చేస్తావని కోరుతున్నా. తల్లిదండ్రిలేని నువ్వు వానికి చేరదీసి అల్లునిగా చేసుకో. నా ఆత్మ సంతృప్తి పడుతుందన్నాడు. అప్పట్నుంచి బావ తన తాళికట్టని భర్త అయినాడు. మామయ్య పోయిన తర్వాత బావ ఒకటి రెండుసార్లు గడపతొక్కితే కాలంలో మార్పు రాకుండా వుండదా? బావ మనసులో ఇంకొక పిల్ల రాకుండా వుంటుందా! తన మనసులో వేరే మగాడు రాకుండా వుంటాడా!'

తనూజకిప్పుడు బావ మీద కాసింత కూడా యిష్టం లేదు. శశితేజ్ వేసిన ప్రేమ వలయంలో చిక్కుకుంది. అటువైపే మొగ్గు చూపుతుంది. వస్తానని పెద్ద హ్యాండిచ్చిన నీరజ, జలజ, వనజలు తనతో పాటు వచ్చి వుండినట్లయితే శశితేజ్‌కు ఆ అవకాశం వచ్చి వుండేది కాదు. బావతో సంబంధం అయిష్టంగా వుంది. బావపట్ల నిర్లక్ష్యం విరాసక్తత ఉధృతమై పోసాగింది. 'బావకు శశితేజ్ గురించి చెప్పి అతన్ని ప్రేమిస్తున్నట్టు — తనపై యిష్టం లేనట్టు చెప్పాలనుకుంది. బావ ఒప్పుకుంటే అమ్మనాన్నల ప్రమేయమేమి వుండదని, దీర్ఘంగా ఆలోచించి బావ గదిలో అడుగుపెట్టింది.

అతను నిండా బెడ్‌షీటు కప్పుకొని నిద్రపోతున్నాడు. రాత్రెప్పుడో వచ్చాడో ప్రయాణపు బడలికవల్లనేమో బాగా నిద్ర పట్టినట్లుంది

'బావా!' గట్టిగా పిలిచింది.

'బావా! లెయ్' తట్టిలేపినా అతడు లేవవేలేదు. మొద్దు నిద్ర అనుకొని.

'బావ్వా! మరోసారి గట్టిగా అరచి కప్పుకొన్న దుప్పటి లాగేసింది.

ఆశ్చర్యం! తన ఊహకందని విడ్డూరం!!

అతను బావకాదు శశితేజ్! బావెక్కడ? బావ రాకుండా శశితేజ్‌ను పంపాడా? శశితేజ్ ఏదైనా జిమ్మిక్ చేశాడా? తనను మోసం చేయడానికి వీల్లేదు. తను మోసపోవడానికి వీల్లేదు' అంతరాత్మ ఘోషిస్తుండగా శశితేజ్ దిగ్గున లేచి కళ్ళు నులుముకొని తనూజను చూసి అచ్చెరువొంది 'మీరు... యిక్కడికి... నేను... యిక్కడికి. యిదెలా సాధ్యం. అత్తయ్యా!' పిలిచాడు శశితేజ్ కళావతమ్మను.

కళావతమ్మ నుంచి పలుకురాలేదు. కన్‌ఫర్మ్‌గా శశితేజ్ బావని తెలిసిపోయింది తనూజకి.

'బావా నన్ను క్షమించూ... తనూజ

నను వరించు' మనసులు మూలిగాయి.

కౌగిళ్ళలో చేరిపోయారిద్దరు.

'మనం ఒకళ్ళనొకళ్ళు గుర్తుపట్టలేదు బావా!' అంది.

'మనం పుట్టినప్పుడు పెట్టిన పేర్లు మార్చుకొని కన్‌ఫ్యూజ్ అయ్యాము అనూ! అన్నాడు.

ఇద్దరు కిలకిల నవ్వుతుంటే — దిండు చాటు నుండి తొంగి చూస్తున్న గాజులు తనూజ కంటబడ్డాయి. తను సెలెక్ట్ చేసిన గాజులు.

●

